

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 పేజీలు 8

## ఓటు మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాది..







- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి సూర్య న్యూస్:** ఓటు మీది అభివృద్ధి నాది అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని 13, 14, 15 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా టిపిసిసిఅధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి ఓటర్లు మోసపోవద్దని, అధికార కాంగ్రెస్‌కు అండగా నిలవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఏది ఏమైనా కల్వకుర్తి మున్సిపల్ పీఠాన్ని కైవాసం చేసుకుంటామని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు బృంగి ఆనంద్ కుమార్, కొలుకుల హైమావతి శ్రీనివాసులు, కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రామకృష్ణ, అయ్యూ ఖాన్, గోపాల్, జంగయ్య గౌడ్, దున్న భాస్కర్, ఆరిఫ్, ఆయా వార్డుల ప్రజలు ఉన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా

- ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి
- వార్డు అభివృద్దే ధ్యేయ్యంగా పని చేస్తా
- 2 వార్డు కౌన్సిలర్ కుడుగుంట నర్సిములు గౌడ్





**మద్దూరు సూర్యన్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 2వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింలు గౌడ్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 2వ వార్డులో మద్దతు దారులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీలో నేను 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు.

## కొత్తకోట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే హోరు



**కొత్తకోట సూర్యన్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీలో గల 4, 5, 6 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే 4వ, 5వ, 6వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రజలు వ్యక్తం చేసిన ఇబ్బందులను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గతంలో తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ, రాబోయే రోజుల్లో కొత్తకోటను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలతో మమేకమై మాట్లాడటం ద్వారా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభ్యర్థులు నాలుగో వార్డ్ తిరుపతయ్య, ఐదోవార్డ్ మంజుల రామకృష్ణ, ఆరోవార్డ్ కొమ్ము రవికుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్డ్ అభ్యర్థులకు, మాజీ ఎమ్మెల్యేకు మద్దతు తెలిపారు. ప్రచార కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## కొలువుకు సెలవు.. ప్రజాసేవకై అడుగు..



- ప్రచారంలో పొడుగు సీను ముందడుగు
- నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ 2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థితో ముఖాముఖి



**నాగర్‌కర్నూల్, రూరల్, సూర్య న్యూస్ :** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొడుగు శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రజాసేవే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ప్రజల ఆదరణ తనపై తప్పక ఉంటుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.

***ప్రశ్న: ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాసేవకు వస్తే ప్రజల ఆదరణ లభిస్తుందా?***

శ్రీనివాసులు: ప్రజల కోరిక మేరకే నేను ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావడం జరిగింది. ప్రజల ఆదరణతప్పకనామీదఉంటుందిఅనేనమ్మకం నాకు ఉంది.

***ప్రశ్న: 2వ వార్డులో ప్రచారానికి వెళ్లినప్పుడు ప్రజల స్పందన ఎలా ఉంది ?***

శ్రీనివాసులు: ప్రస్తుతం ప్రచారానికి ప్రజల ముందుకు వెళ్లినప్పుడు, గతంలో నా భార్య వార్డు మెంబర్‌గా ఉండి చాలా మంచి పనులు చేసింది కాబట్టి, కచ్చితంగా మమ్మల్ని గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారు.

***ప్రశ్న: ప్రజలు మీకు ఓటు ఎందుకు వేయాలి?***

శ్రీనివాసులు: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, మల్లు రవి చొరవతో మా వార్డులో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు అందించడం జరిగింది. గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వార్డు అభివృద్ధి జరిగింది. ఇక ముందు కూడా అభివృద్ధి చేస్తామని ప్రజలకు నమ్మకం ఉంది. అందుకే తప్పకుండా మమ్మల్ని గెలిపిస్తారని నమ్ముతున్నాను.

***ప్రశ్న: 2వ వార్డులో ప్రధాన సమస్యలు ఏమిటి? వాటిని ఎలా పరిష్కరిస్తారు?***

శ్రీనివాసులు: 2వ వార్డులో ప్రస్తుతం నా దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలు ఎస్సీ శ్మశాన వాటికలో బాత్‌రూమ్‌ల నిర్మాణం, బీసీ శ్మశాన వాటికలో నీటి కోసం బోర్ వేయించడం, చుట్టూ ఫెన్సింగ్ చేయించడం, మరుగుదొడ్లు, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలని ప్రజలు కోరారు. నేను గెలిచిన వెంటనే ఎమ్మెల్యే

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
6 ఫిబ్రవరి 2026

## ఆశీర్వదించండి... అభివృద్ధికి బాటలు వేస్తా..

### - 5వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి లలితా భానుచందర్





**పాలమూరు సూర్య న్యూస్:** ఒక్కసారి ఆశీర్వదించి కార్పొరేటర్ గా గెలిపిస్తే నిస్వార్థంగా కృషిచేసి 5వ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తానని ఎదిర 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లలితా భానుచం దర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఐదవ డివిజన్లో ని పలు కాలనీలో గడపగడ పకు తిరుగుతూ చేతి గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పదవి హోదా లేకున్నా గ్రామ ప్రజలకు తనవంతు గా సేవలు అందించానని, ముఖ్యంగా వేసవిలో చలి వేంద్రం, హైస్కూల్లో వాటర్ ప్లాంట్, అమర్ రాజా కంపెనీకి వ్యతిరేకంగా ఆమ రణ దీక్ష చేసినట్టు గుర్తు చేశారు. ముఖ్యంగా డబల్ బెడ్రూమ్ ఇల్లు, అర్హులకు పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. డివిజన్ ప్రజలందరూ తమఅమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని వివరించారు. విలువైన ఓటును తమకు వేసి గెలిపిస్తే అధికార పార్టీ కాంగ్రెస్ నుండి అత్యధిక నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకుంటానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## నన్ను గెలిపిస్తే 16వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

### - వేదవతి వెంకటేశ్వర రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్ :** గద్వాల మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలలో 16 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేదవతి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. గురువారం 16వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. హస్తం గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, ఎల్లవేళలా వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటానని వారు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు బి.నాగశేకర్, మధు, వెంకట్రాంరెడ్డి, ఎం వీరేష్, సి. చంద్రశేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి... డివిజన్ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

### - 6వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి అనుపటి రామస్వామి





**పాలమూరు సూర్య న్యూస్:** కార్పొ రేటర్‌గా తనను ఆదరించి గెలిపిస్తే ఆరవ డివిజన్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరం తరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తానని 6 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి అనుపటి రామస్వామి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, స్థానికులతో కలిసి ఇంటింటా తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. డివిజన్లో 33 కెవి లైన్ తొలగింప చేస్తానని, డ్రైనేజీలు, మురుగు కాలువలు ఏర్పాటుచేసి పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనుభవం కలిగిన వ్యక్తిగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు ముందుకు వచ్చానని గెలిపించాలని కోరారు.

## కొలువుకు సెలవు.. ప్రజాసేవకై అడుగు..

(మొదటిపేజీ తరువాయి)



దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా చేయిస్తానని హామీ ఇచ్చాను.

***ప్రశ్న: 2వ వార్డులో వ్యవసాయంపై ఆధారపడిన ప్రజలకు వెటరినరీ హాస్పిటల్‌పై మీ హామీ ఏమిటి?***

శ్రీనివాసులు: నాగర్‌కర్నూల్ 2వ వార్డులోని ఈదమ్మ గుడి ప్రాంతం పురాతనమైనది. ఇక్కడ ఎక్కువ మంది వ్యవసాయం చేసే వారే ఉన్నారు. పశువులు, గొర్రెలు, బర్రెలు ఎక్కువగా ఉన్నా యి. వాటికి వైద్యం అవసరం ఉంది. వెటర్నరీ హాస్పిటల్ కోసం శ్మశాన వాటిక పక్కన స్థలం కేటాయించారు. దానిని నిర్మించేందుకు నేను కృషి చేస్తాను.

***ప్రశ్న: మీ కుటుంబానికి గతంలో రాజకీయ నేపథ్యం ఉందా?***

శ్రీనివాసులు: గతంలో మా కుటుంబానికి రాజకీయ నేపథ్యం లేదు. కానీ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గారు గతంలో నా భార్యకు గ్రామపంచాయతీ వార్డు మెంబర్‌గా అవకాశం ఇవ్వడంతో, ఆమె గెలిచి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించింది. అప్పటి నుంచే మేము రాజకీయాల్లోకి వచ్చాం. ప్రస్తుతం కూడా ప్రజలు అదే విధంగా ఆదరిస్తారని అనుకుంటున్నాను.

***ప్రశ్న: గతంలో మీరు ఏం చేసేవారు?***

శ్రీనివాసులు: గతంలో నేను ప్రభుత్వ ఉద్యోగం చేసేవాడిని. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసిప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చాను.

***ప్రశ్న: ప్రభుత్వ ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి ఎందుకు రావాలనుకున్నారు?***

శ్రీనివాసులు: ప్రజలకు సేవ చేయాలనే కోరికతోనే వచ్చాను. నా పిల్లలు లండన్‌లో సెటిల్ అయ్యారు. నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు. శేషజీవితం ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టాను.

***ప్రశ్న: ప్రభుత్వ ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వస్తే ప్రజల ఆదరణ ఉంటుందా?***

శ్రీనివాసులు: నాకు ప్రజలపై పూర్తి నమ్మకం ఉంది. చాలా మంది అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే రాజకీయాల్లోకి రావడం జరిగింది. ప్రజలు కూడా తమ సమస్యలు చెప్పుకుంటూ, "మీరు ఉంటేనే బాగుంటుంది" అని కోరుతున్నారు.

***ప్రశ్న: చందాయిపల్లి రోడ్డు సమస్యపై మీ చర్యలు ఏమిటి?***

శ్రీనివాసులు: మా వార్డు మీదుగా చందాయిపల్లికి వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండడం, ఆక్రమణకు గురికావడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయి. ఇటీవలే ఎద్దుల బండి బోల్తా పడి వ్యక్తికి గాయాలయ్యాయి. నేను గెలుపొందగానే రోడ్డు వెడల్పు చేసి సీసీ రోడ్డు వేయించి ఈ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాను

***ప్రశ్న: చందాయిపల్లి డంపింగ్ యార్డ్‌పై మీ హామీ ఏమిటి?***

శ్రీనివాసులు: డంపింగ్ యార్డ్ నుంచి వస్తున్న దుర్వాసనను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాను. చెత్త గాలికి పొలాల్లోకి వెళ్లకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తాను. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాను.

***ప్రశ్న: చివరగా ప్రజలను మీరు ఏమి కోరుకుంటున్నారు?***

శ్రీనివాసులు: 2వ వార్డు అమ్మలకు, అక్కలకు, చెల్లెళ్లకు, అన్నలకు, తమ్ముళ్లకు నేను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాసేవ చేయడానికి మీ ముందుకు వచ్చాను. నా పిల్లలు విదేశాల్లో సెటిల్ అయ్యారు. మేమిద్దరం ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. మున్సిపాలిటీకి నిధులు వచ్చినప్పుడు ఎలాంటి అవకతవకలు చేయకుండా వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నాను. మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

***ప్రశ్న: ఓటర్లకు మీరు ఇచ్చే హామీలు ఏమిటి?***

శ్రీనివాసులు: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నాను. ఇళ్లు లేని వారు ఇళ్లు కోరుతున్నారు, రేషన్ కార్డులు, పింఛన్లు అడుగుతున్నారు. డ్రైనేజీ సమస్యలు కూడా నా దృష్టికి వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తోంది. ఇంకా అర్హులైన వారు ఎవరైనా మిగిలి ఉంటే, వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను

## నన్ను ఆశీర్వదించి గెలిపించండి

### - కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం
### - మక్తల్ రెండవ వార్డు ప్రచారంలో దూసుకుపోతున్న కౌన్సిలర్ మిస్కిన్ నాగరాజ్







**మక్తల్ సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించి గెలిపించండ అని రెండవ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిస్కిన్ నాగరాజు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రెండవ వార్డులో దండు మక్తల్ లో విస్తృతంగా మద్దతు దారులతో కలిసి ఇంటిటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి పెద్దల సహకారంతో రెండవ వార్డు ప్రజలు నాకు సహకరించి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమన్నారు స్థానిక ఎమ్మెల్యే మంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తి స్థాయి అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ఇప్పటికే డ్రైనేజీ సిసిరోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్‌గా గెలిపించాలని నాగరాజ్ విజ్ఞప్తి చేశారు.వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు వేసి రోడ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు .కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో రెండవ వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మిస్కిన్ నాగరాజు అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థి మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ముమ్మరంగా బిఆర్ఎస్ ప్రచారం : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర సూర్యన్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు మాజీ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి. దేవరకద్ర చైర్మన్ అభ్యర్థి మరియు కౌన్సిలర్ల అభ్యర్థులతో కార్యకర్తలతో కలిసి వాడవాడలో తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులను గెలిపించాలని కోరారు అనంతరం పోచమ్మ గుడి పక్కన ఉన్నటువంటి రహిమ దులే దర్గా లో టిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పూజలు చేసి అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట టిఆర్ఎస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింక్లర్ పైప్ సెట్‌లను అందజేసిన ఎమ్మెల్యే



**వంగూరు సూర్యన్యూస్:** మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లబ్దిదారులకు స్ప్రింక్లర్ పైప్ సెట్‌లను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యేమాట్లాడుతూ ప్రభుత్వం అందించిన వ్యవసాయ పరికరాలను లబ్ధిపొందిన రైతులందరూ సద్వినియోగపరు చుకోవాలని కోరారు. అనంతరం మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మయ్య యాదవ్ సతీమణి మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లిబాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హార్టికల్చర్ అధికారిని మహేశ్వరి గ్రామ సర్పంచ్ ఖలీల్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే ఈవీఎం గోదాము తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తనిఖీ చేశారు. గోదాములో భద్రపరిచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సాంకేతిక అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, నిత్యం అప్రమత్తంగా పర్యవేక్షించాలని సంబంధిత భద్రత సిబ్బందికి కలెక్టర్ సూచించారు. పర్యవేక్షణ నివేదికల రిజిస్టర్ లో కలెక్టర్ సంతకాలు చేశారు. ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్, డిటి కల్పన, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలకృష్ణ, ఎండి హుస్సేన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి సీఎం రేవంత్



**చిన్నంబావి సూర్య మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరికి అందడమే లక్ష్యంగా సీఎం రేవంత్ పాలన కొనసాగుతుందని అమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ కవిత ఉప సర్పంచ్ మాధవి అన్నారు. గురువారం నాడు చిన్నంబావిమండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనంకు భూమి పూజ చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పై టిఆర్ఎస్ బిజెపి పార్టీలో ఒకటై విమర్శిస్తున్నాయని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురావేయడం ఖాయమని అన్నారు. గ్రామ సర్పంచ్ కవిత ప్రపంచం గౌడ్ ఉపసర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మాధవి వార్డు నెంబర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, ఈశ్వర్ రెడ్డి వెంకట్, తారాచన్,దర్గయ్య పరమేశ్వర్ రెడ్డి, అల్లన్న. తదితరులు పాల్గొన్నారు.

## రాయల గండి జాతర బ్రహ్మోత్సవాలపై నేడు సమీక్ష సమావేశం

**పదర. సూర్య న్యూస్** : పదర మండల పరిధిలోని రాయల గండి శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఉదయం 11 గంటలకు శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు కుంద మల్లికార్జున్. ఎన్పోతుల అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమస్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి అమ్రాబాద్. పదర మండలాల సంబంధించిన ప్రజా ప్రతినిధులు. అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## అయిజలో 'గులాబీ' జోరు : ఎమ్మెల్సీ చల్లా రోడ్ షోతో దద్దరిల్లిన పురవీధులు





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌కు చేరుకుంది. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన భారీ రోడ్ షోతో పట్టణం గులాబీ మయమైంది. బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్, పార్టీ నాయకులు మరియు శ్రేణులతో కలిసి నిర్వహించిన ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా 3, 4, 15, 16 వార్డులు మరియు ఎస్సీ కాలనీల ప్రజలు కారు గుర్తుకు భారీ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడో ఏట అడుగుపెట్టినా, ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బిఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మన ప్రాంత ప్రయోజనాల కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్ మాట్లాడుతూ, గతంలో తాను 14వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు సిసి రోడ్లు, డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దానని గుర్తు చేశారు. అదే రీతిలో అయిజ మున్సిపాలిటీలోని మొత్తం 20 వార్డులను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు.. అభివృద్ధికి మలుపు

### - 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొల్లోజు రాజేష్ కుమార్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపాలిటీ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొల్లోజు రాజేష్ కుమార్ అన్నారు. ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలిసి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని రాజేష్ కుమార్ ఓటర్లను కోరుతున్నారు. కౌన్సిలర్‌గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొంటున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తు న్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కొల్లోజు రాజేష్ కుమార్ ఓటర్లను కోరారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

### - 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి ఓటర్లను కోరారు. ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ప్రజాసేవే లక్ష్యంగా మీముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని కోరుతున్నారు. వార్డు ప్రజలు ఆలోచించి ఈనెల 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటువేసితనను భారీ మెజారిటీతో గెలిపించాలని కుడుములఅస్మితచంద్రకాంత్ రెడ్డి ప్రజలను కోరారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### - 8వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతి నరేందర్



**పాలమూరు సూర్య న్యూస్:** గత 5 ఏళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓటు వేసి గెలిపించాలని ఎనిమిదవ డివిజన్ బీ ఆర్ ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతీ నరేందర్ అన్నారు. గురువారం 8వ డివిజన్ పరిధిలోని పాలకొండలోని పలు వీధుల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గత బీఆర్ఎస్ పాలనలో మురుగు కాలువలు డ్రైనేజీలు హైమాస్ లైట్లు సిసి రోడ్లు వాకింగ్ ట్రాకు హైమాస్ లైట్లు మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పేద ఆడబిడ్డల పెళ్ళికి చూస్తే మెట్టెలు ఆర్థిక సహాయం అందజేశానని, నిరుపేదల ఇండ్ల నిర్మాణం, పోచమ్మ గుడి, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించాలని గుర్తు చేశారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేస్తానని, ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని, అర్హులైన వారికి పింఛన్లు, ఇండ్లు మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు. విద్య అభివృద్ధికి ,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ముందుంటానన్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలు గుర్తుంచుకొని అమూల్యమైన ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## 20వ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించండి అభివృద్ధి చేస్తా

### - బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎడ్మ మంజుల భోజి రెడ్డి




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికల్లో 20 వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎడ్మ మంజుల బోజిరెడ్డి ప్రజలను కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి తనను గెలిపించాలని వేడుకుంటున్నారు, కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చెబుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొంటూ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు, బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం హోరెత్తిస్తున్నారు, ఈనెల 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి కారుగుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎడ్మ మంజుల బోజిరెడ్డి ప్రజలను కోరారు.

## కౌన్సిలర్‌గా గెలిపించండి.. అభివృద్ధి చేస్తా

### - 8వ వార్డు బీజేపీ అభ్యర్థి వాగుల్ దాస్ హైమావతి నరేష్ గౌడ్





**కల్వకుర్తి సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో తనను ఓటర్లు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని 8వ వార్డు బీజేపీ అభ్యర్థి వాగుల్ దాస్ హైమావతి నరేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ ఓటు వేసి గెలిపించాలని ప్రజలు అభ్యర్థించారు, అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. కౌన్సిలర్‌గా గెలిపిస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. వార్డు ప్రజలు ఆలోచించి ఈనెల 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని హైమావతి నరేష్ గౌడ్ ఓటర్లను కోరారు.

## 1వ వార్డులో జోరుగా ప్రచారం



**ఆత్మకూరు, సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీ లోని ఒకటో వార్డు ఖనాపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోట్ల తిరుపతి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇల్లులు తిరుగుతూ అభివృద్ధి కార్యక్రమాలు వార్డులో డ్రైనేజీలు సిసి రోడ్లు నూతనంగా నిర్మిస్తామని పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అదేవిధంగా వార్డులో బస్తి దవకాన గ్రంథాలయం క్రీడా ప్రాంగణం బస్ స్టాప్ ఆధునికకరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని తెలియజేస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు వంశీ, భగవంతు, అంబేద్కర్, గడ్డం శ్రీకాంత్, కావలి రవి, కావలి లక్ష్మన్న, రవీందర్, కోట్ల తిమ్మన్న ఎస్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా జయరాం నాయక్ ప్రచారం



**ఆత్మకూరు /సూర్యన్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలోని రెండవ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి జయరాం నాయక్ జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. గురువారం వార్డులో ప్రతి ఇంటిని తిరుగుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలుకేసీఆర్‌పథకాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మూడో వార్డ్‌లో జోరుగా టీఆర్పీ ప్రచారం - మల్లన్న : ఎమ్మెల్సీ హాట్ స్పీచ్



**కొత్తకోట** మున్సిపాలిటీ మూడో వార్డులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) తరఫున అధ్యక్షుడు మల్లన్న ఎమ్మెల్సీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు వీధుల వెంట పాదయాత్ర చేస్తూ ప్రజలను కలుసుకొని పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మల్లన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ “మూడో వార్డును అభివృద్ధి పథంలో నడిపించాలంటే టీఆర్పీ అభ్యర్థికి ఓటు వేయాలి. ప్రజల సమస్యలపై పోరాడే నాయకత్వాన్ని ఎన్నుకోవాలి” అని పిలుపునిచ్చారు. ప్రచారంలో మూడోవాడు కంసులర్ అభ్యర్థి రఫిక్ మాలిక్ ఎండి మెహమూద్ హరీష్ బాలరాజు రాము పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో ప్రచారాన్ని హోరెత్తించారు.

# ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి

### - వార్డు అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తా ఆశీర్వదించండి
### - 9 వార్డు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తా
### - 9వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ (రేనివట్ల) అభ్యర్థి మహిముద్





**మద్దూరు సూర్య న్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 9వ వార్డు అభివృద్ధికి కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యరి మహిముద్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డులో మద్దతు దారులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ మహిముద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీ లోని రేనివాట్లలో నేను 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ ఇంచార్జీ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీలోని రేనివట్లకు సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డుపరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కృషితో ఇప్పటికే అండర్ డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల మిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారువిజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో 9 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభ్యర్థి మద్దతు దారులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న భానునాయక్

### - అభివృద్దే మంత్రంగా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
### - నాయకులు, మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం









**కోస్గి సూర్యన్యూస్:** కోస్గి మున్సిపాలిటీపరిధి లోని 4వవార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భానునాయక్ ప్రచారంలో ముందున్నారు. గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, మండలపార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,అన్నకిష్టప్ప తదితర నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చెప్పట్టి ఓటర్లను అభ్యర్థించారు. రిజర్వుడు స్థానం నుండి పోటీ చేస్తున్న తనకు సంపల్లి, కోస్గి శివాజీ నగర్ ప్రజలు అవకాశం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నాయకులతో కలిసి 4వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. మీ అన్నగా, తమ్మునిగా, మీబిడ్డగా మీ ముందుకు వస్తున్ననన్ను ఆశీర్వదించాలన్నారు. సంపల్లి వార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతిరెడ్డిల సహకారంతో కోస్గి మున్సిపాలిటీలో అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. గతంలో కోస్గి మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేసిన అనుభవంతో 4వ వార్డును సంపూర్ణగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా సంపల్లి గ్రామ నాయకులు, ప్రజలు, మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.

# 16వ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడుగు కరుణమ్మ





**కోస్గి సూర్య న్యూస్:** గడప గడపలో సమస్యలు తనకు తెలుసని మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడుగు కరుణమ్మ అన్నారు. గురువారం 16వ వార్డు పరిధిలోని మొమిన్ పెట్, చిన్న మసీదు, కాలాల్‌వాడిలలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తిరుపతి రెడ్డి లు అండగా ఉన్నంత వరకు పట్టణంలోని 16వ వార్డు అభివృద్ధి కోసం కృత నిక్షయంతో పనిచేస్తూ కాలని సమస్యలు నా ఇంటి సమస్యలుగా చూస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఆమె అన్నారు. ముఖ్యంగా 16 వార్డులో రోడ్లు, నీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం, మీని పబ్లిక్ పార్క్,ముదిరాజ్ సంఘము కమ్యూనిటీ హాలు,అదేవిధంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలపై దృష్టి పై దృష్టి పెడుతూ పాలనలో పారదర్శకత తో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.మైనార్టీలు వుండే కాలనీల లో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారు వుండే వీధులలో మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మడుగు వెంకట్, సలీం,మడుగు రంగప్ప,కోటగడ్డ వెంకటయ్య, హాజీ, ఎజాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్లో అవకాశము ఇవ్వండి

### - రెండో వార్డ్ సిపిఎం పార్టీ అభ్యర్థి ఆర్ శ్రీనివాసులు





**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో రెండో వార్డ్ సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కార్మిక కర్షక పోరాటాల రథసారధి అలుపెరుగని పోరాట నాయకుడు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఆర్ శ్రీనివాస్‌కు 11వ తేదీ జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు గతంలో మున్సిపాలిటీ కార్మికుల సమస్యలపై చాటకూలీల కార్మికుల సమస్యలపై హమాలీ కార్మికుల సమస్యలపై పేద ప్రజల ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి న కార్మిక పోరాట నాయకుడు ఆర్ శ్రీనివాస్ అని ఆయన అన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం అనేక రకాల పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు పెన్షన్స్ రేషన్ కార్డులు మంచినీటి సమస్య విద్యుత్తు లైట్లు రోడ్లు డ్రైనేజీ ప్రధానంగా ఊరి చివర వరకు డ్రైనేజీ నిర్మాణం కోసం పోరాటాలు నిర్వహిస్తామని ఆయన సందర్భంగా ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు గీత మాజీ ఎంపిటిసి యాదయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదీల రామయ్య తారా సింగ్ జిల్లా నాయకులు మధు నాయకులు కాశన్న నరసింహ కురుమయ్య శ్రీనివాసులు చారి సురేందర్ శివ పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కమలం పువ్వు



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పట్టణంలో మూడవ వార్డు బిజెపి అభ్యర్థి చెట్ల లలిత గురువారం ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు వార్డులోని సిసి రోడ్లు ,డ్రైనేజీలు సమస్యలు అన్ని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 5వ వార్డులో జోరుగా ప్రచారం



**సూర్యన్యూస్ /ఆత్మకూరు:** ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఐదో వార్డులో గురువారం జోరుగా ప్రచారం కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దండు శ్రీనివాసులు ప్రతి ఇంటినీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ఆత్మకూరు మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా వార్డులోని అంబేద్కర్ నగర్, గాంధీనగర్, ఇంద్రనగర్ కాలనీలలో డ్రైనేజీలు, సిసిరోడ్లు, నూతనంగా నిర్మిస్తామని తెలిపారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి పంపు శ్రీనివాసులు, ఈర్లదిన్నె శ్రీనివాసులు, రాజేశ్వర్ రెడ్డి, మణి వర్ధన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాల మణ్యం రాజరెడ్డి ,దండు చిన్న ,హమాలి రవి, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా చైతన్య శ్రీనివాసులు ప్రచారం



**ఆత్మకూరు/సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఆరవ వార్డు అభ్యర్థి చైతన్య శ్రీనివాసులు జోరుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇదివరకు బీసీ కాలనీలో వార్డు మెంబర్గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని గత వార్డు కౌన్సిలర్ లో కూడా ఎన్నో పనులు చేయడం జరిగింది, వాడు అభివృద్ధికి తాను ఎల్లవేళలా ముందు ఉంటానని కాలనీ ప్రజలే నా కుటుంబం అని ప్రజల సంక్షేమమే నా ఆశయమని తెలిపారు. అభివృద్ధిని మరిచిపోకుండా తిరిగి మరోసారి అవకాశం ఇవ్వాలని చైతన్య శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు , శ్రీనివాసులు యువజన సేన సభ్యులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న 16 వార్డు కౌన్సిలర్ డీ.సరస్వతి జనార్ధన్







### - అభివృద్దే మంత్రంగా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
### - మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం

**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు సూర్య న్యూస్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డిల్లీకర్ సరస్వతి జనార్ధన్ మీ అడపడుచుగా నన్ను ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నాయకులతో కలిసి 16వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ మల్లికార్జున్‌తో పాటు యువనాయకులతో కలిసి 16వ వార్డులో ని గడప గడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. మీఅడపడుచుగా మీముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించాలన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న రాధిక నర్సిములు

### - అభివృద్దే మంత్రంగా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
### - మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం









**కోస్గి సూర్యన్యూస్:** కోస్గిమున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగులపల్లి రాధిక నర్సిములు మీ అడపడుచుగా నన్ను ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నాయకులతో కలిసి 6వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం రమేష్, మొత్కు శ్యామ్ శంకర్ నాయక్,హనుమంతు నాయక్, కేశవులు, వెంకటయ్య, టెంట్ నర్సింహ్మాతో కలిసి 6వ వార్డులోని గడపగడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. మీ అడపడుచుగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించాలని కోస్గి పట్టణంలోని 6 వలోని సాయినగర్ కాలనీ, బీసీ కాలనీలలో ఓటర్లను నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. అదేవిధంగా కౌన్సిలర్‌గా గెలిపిస్తే వార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి గార్ల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మీ ముందు ఉంచుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - 6 వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పుట్ట రేణుక రాజశేఖర్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పుట్ట రేణుక రాజశేఖర్ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను మీ బిడ్డగా ఆశీర్వదించాలని పుట్ట రేణుక రాజశేఖర్ ఓటర్లను కోరుతున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటు న్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని పుట్ట రేణుక రాజశేఖర్ ప్రజలను కోరారు.

## అవకాశమిస్తే అభివృద్ధికి బాటలు వేస్తా

### - 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మిరియాల ప్రభావతి, శ్రీనివాస్ రెడ్డి





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికల్లో అవకాశమిస్తే అభివృద్ధికి బాటలు వేస్తానని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మిరియాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలుస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి ఓటర్లను కోరుతున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, నన్ను ఆశీర్వదించాలని ఆమె పేర్కొంటున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ తనదైన శైలిలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు, ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని మిరియాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి 12వ వార్డు ఓటర్లను వేడుకున్నారు.

సూర్య
www.suryaa.com



## శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శివదీక్షా స్వాములకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం శివదీక్ష స్వాములకు అన్నప్రసాద పంపిణీ చేశారు. శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని శివ దీక్ష స్వాములకు ,ఈ ప్రాంతం నుండి శ్రీశైలం వెళ్తున్న శివ భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్న ప్రసాద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈరోజు 300 మందికి అన్న ప్రసాద పంపిణీ చేశామని, శివరాత్రి వరకు ప్రతిరోజు స్వాములు మడితో కూడిన అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి దొడ్ల ఇందుమతి,ఎద్దుల మాధవి రెడ్డి,కాటన్ మిల్ అశోక్,అల్లంపల్లి శివశంకర్,జె. నవీన్ కుమార్,భార్గవి,భూపాల్ రెడ్డి శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు అవగాహన సదస్సు



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నాగర్ కర్నూల్ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు భీమ్లా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు అందరూ వారి వారి వ్యయముల ఖాతా నిర్వహణ ఖర్చులకు సంబంధించిన ఖాతా నిర్వహణ రిజిస్టర్, బ్యాంక్ స్టేట్మెంటు మరియు రషీద్ బిల్లులు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ సహాయ వ్యయ పరిశీలకులు దగ్గరికి తీసుకువచ్చి వివరాలను తనిఖీ చేయించుకోవాలని తెలియజేశారు. 7, 9వ తేదీలలో అభ్యర్థులు తమ వివరాలను కార్యాలయానికి తీసుకువచ్చి తనిఖీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యయ పరిశీలకులు పర్వీన్ బేగం, అకౌంటెంట్ టీం వెంకట్ రాములు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఎస్సై గోవర్ధన్, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 24విఓ భవనాలు మంజూరు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** గ్రామాల అభివృద్ధి, మహిళా సాధికారత కోసం మండలంలోని (24గ్రామాలకు) చౌడూరు, పల్లెగడ్డ, కొండాపూర్, యన్మన్ గండ్ల, కామారం, దొడ్డిపల్లి, దర్పల్లి, గురుకుంట, దయాపంతులపల్లి, అమ్మాపూర్, దేపల్లి, కారూర్, రుద్రారం, కొల్లూర్, హాజీలాపూర్, కాకర్జాల, కేశవరావుపల్లి, హన్మసానిపల్లి, తిమ్మాయిపల్లి కాకర్లపహాడ్, సిద్దోటం, కిషన్‌గూడ, ఊరంచుతాండలకు నూతనంగా మహిళల సమాఖ్య భవనాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాలు క్రియాశీలకంగా పనిచేస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, మహిళ సంఘాల అభివృద్ధి కొరకై నూతన భవనాలను మంజూరు చేయడం జరిగిందని. మంజూరైన గ్రామాలలో భవనాలు నిర్మించే విధంగా అధికారులు స్థల సేకరణ చేపట్టాలని, ఈ భవన నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ప్రమాదవశాత్తు11 కె.వి వైర్ తగిలి పాడి ఆవు మృతి



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని గాజర గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు 11 కెవి వైరు తగిలి పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గాజర గ్రామానికి చెందిన కొమ్ము పెద్దయ్య అనే రైతుకు చెందిన పాడి ఆవు తన వ్యవసాయ పొలం లో ప్రమాదవశాత్తు 11 కె.వి ట్రాన్స్ఫారం వైరు తగిలి మృతి చెందడం జరిగింది. దీంతో రైతు కుటుంబం బాధను వ్యక్తపరుస్తూ ఆవు విలువ సుమారుగా 60 వేల వరకు ఉంటుందని ప్రభుత్వ పరంగా ఆదుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.

## చారకొండలో చైన్ స్నాచింగ్స్ పై ప్రజలకు అవగాహన : ఎస్ఐ వీరబాబు



**చారకొండ, సూర్యన్యూస్:** చారకొండ మండల ప్రజలకు చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వీరబాబు మండల కేంద్రంలో గురువారం అవగాహన కల్పించారు ఈసందర్భ ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు బయటకు వెళ్లేసమయంలో బంగారు గొలుసులు బహిరంగంగా ధరించకుండా జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. రాత్రి వేళలు, ఒంటరిగా ప్రయాణించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. నేరగాళ్లను అడ్డుకోవడంలో ప్రజల సహకారం చాలా అవసరం తెలిపారు. ఎవరైనా చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రజల సహకారంతో చారకొండ మండలాన్ని నేర రహితంగా మారుద్దామని మండల ప్రజలకు ఎస్ఐ వీరబాబు పిలుపునిచ్చారు . ఎస్ఐ వీరబాబు వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, పోలీస్ సిబ్బంది ఏడుకొండలు రెడ్డి, మల్లేష్, లక్ష్మయ్య, గ్రామస్తులు ఉన్నారు.

## కృష్ణయ్యకు మెరుగైన వైద్యం అందించాలి మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి



**కోయిలకొండ సూర్యన్యూస్:** హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొత్తలాబాదు గ్రామానికి చెందిన కృష్ణయ్యకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ తీవ్రఅనారోగ్యంతో బాధపడుతు న్నాడని తెలిపారు. అదేవిధంగా మహబూబ్నగర్ గవర్నమెంట్ ఆసుపత్రి డాక్టర్ల సూచన మేరకు చికిత్స నిమిత్తం ఉస్మానియాఆసుపత్రిలో వైద్యం చేయించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్యం మెరుగుపడేలా చూడాలని డాక్టర్లను కోరారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గ్రామంలో పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్నసహాయ పడటకు ముందుంటానని తెలిపారు. కార్యకర్తలకు ఏసమస్య వచ్చిన ఆదుకుంటానని మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి తెలియజేశారు.

## నూతన సర్పంచుల ప్రథమ సమావేశం: వెంకటాపురం సర్పంచ్ శకుంతలమ్మకు ఘన సన్మానం





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రథమ పరిచయ సమావేశం ఘనంగా జరిగింది. ఎంపీడీవో భాస్కర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు కొత్తగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటాపురం గ్రామ సర్పంచ్ శకుంతలమ్మతో పాటు ఇతర గ్రామ సర్పంచులను ఎంపీడీవో భాస్కర్ యాదవ్ మరియు మండల పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు మరియు మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ





**కోడేరు, సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ వి చెన్నమ్మ, మేనేజర్ వి మల్లయ్య, వి ప్రదీప్ ఉచిత గ్యాస్ సిలిండర్లను 15 మంది లబ్ధిదారులకు కొత్తగా పంపిణీ చేశారు. ఎవరైనా కొత్త రేషన్ కార్డు పొంది ఉండి ఎలాంటి గ్యాస్ కనెక్షన్ లేని వారు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో దరఖాస్తు చేసుకోవాలని, కొత్త ఇండియన్ గ్యాస్ కనెక్షన్లు పొందాలని వారు తెలిపారు. ఇంకా ఎవరికైనా కనెక్షన్ లేకుండా ఉండి అప్లై చేసుకున్న వారికి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ తరఫున ఉచిత గ్యాస్ పంపిణీకి అప్లై చేస్తామని వారు తెలిపారు. ఇందుకుగాను కోడేరు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గ్యాస్ కనెక్షన్లు లేనివారు అర్హులని వారు పేర్కొన్నారు. ఇట్టి ఉచిత గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తులు చేసుకోవడానికి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించాలని, ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందాలని వారు కోరారు.

## స్వయం ఉపాధితోనే యువతకు స్వాభిమానం. సర్పంచ్ శ్రీనివాసులు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో గురువారం సర్పంచ్ శ్రీనివాసులు సంగమల భారతి ఏర్పాటు చేసుకున్న చెరుకు రసం జ్యూస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత ఉద్యోగాల కోసం పట్టణాల బాట పట్టి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం లేదన్నారు. స్వయం ఉపాధి వ్యాపారాలే యువతకు ఆత్మగౌరవాన్ని, ఆర్థిక భద్రతను ఇస్తాయని స్పష్టం చేశారు. చెరుకు రసం, జ్యూస్ సెంటర్లు వంటి చిన్న స్థాయి వ్యాపారాలు తక్కువ పెట్టుబడితో ప్రారంభించి మంచి లాభాలు పొందవచ్చని తెలిపారు. యువత ఉద్యోగాలు ఇచ్చే విధంగా తయారవ్వాలి అన్నారు. యువత తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లోనే అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని గుర్తించి ముందుకు వెళ్లే ధైర్యం యువత చూపాలని పిలుపునిచ్చారు. ఎండాకాలంలో ప్రజలకు చల్లదనం అందించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడే ఈ తరహా వ్యాపారాలు గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ చెరుకు రసం జ్యూస్ సెంటర్ గ్రామీణ యువతకు దిశానిర్దేశకంగా నిలిచి, మరెందరో యువకులు స్వయం ఉపాధి బాటలో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

## బేడా బుడగ జంగం మండల కమిటీ ఎన్నిక



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి మండల కమిటీని గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా దుద్దుకూరి రాములు, అధ్యక్షుడిగా కళ్లెం స్వామి కార్యదర్శిగా విభూది శివ, ఉపాధ్యక్షులుగా కళ్లెం రామాంజనేయులు, కప్పెర బుచ్చయ్య, కోశాధికారిగా వాన రాశి రాములు, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా కప్పెరా బాబు,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ, రాష్ట్ర అధ్యక్షుడు కడమంచి సహదేవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సిరిగిరి శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేడ బుడగ జంగం వారు అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారని, వారి యొక్క హక్కుల గురించి తెలుసుకొని ఐక్యమత్యంతో ముందుకు సాగి సమాజంలో బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి ప్రాముఖ్యతను చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడమంచి చెన్నయ్య, బన్నీ, రాజశేఖర్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌గా గెలిపించండి ఆశీర్వదించండి.

### - 8వ వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తా.





**మల్దకల్ సూర్య న్యూస్:** గడపగడపలో సమస్యలు తనకు తెలుసని మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే 8వ వార్డు అభివృద్ధి చేస్తానని ఆమె తెలిపారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి టీ.వెంకటమ్మ, శ్రీనివాసులు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాము. 8వ వార్డులో గల సమస్యలను పరిష్కరించేందుకు వార్డు కౌన్సిలర్ గా గురువారం గడపగడపకు వెళ్లి ఓటర్లను హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. గెలిచిన వెంటనే వార్డులో రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, పెన్షన్లు, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వార్డు ప్రజలకు అందేలా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మీ బిడ్డగా, చెల్లిగా తొలిసారిగా పోటీ చేస్తున్న నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను దీవించి గెలిపించాలంటూ పట్టణంలోని 8వ వార్డు ఓటర్లను నేరుగా కలిసి వేడుకున్నారు.

## సుపారీ గ్యాంగ్‌తో చంపిస్తామంటూ బెదిరింపులు

### సంచలన ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి రాజు



**గద్వాల సూర్య న్యూస్ :** పట్టణం లోని బీఆర్ఎస్ పార్టీ నుంచి 14వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న రాజు సంచలన ఆరోపణలు చేశారు. తనను మరియు తన వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న కార్యకర్తలను ప్రత్యార్థి వర్గం 10 లక్షలు ఇచ్చి సుపారీ గ్యాంగ్‌తో చంపిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గురువారం ఎన్నికల ప్రచారం లో బి ఆర్ ఎస్ అభ్యర్థి రాజు మాట్లాడుతూ ప్రత్యర్థులు కావాలనే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఫోన్ కాల్స్ ద్వారా ప్రాణహానీ హెచ్చరికలు ఇస్తున్నారని రాజు ప్రసంగించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించి తాను ఎన్నికల ప్రచారం చేయకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో పోటీ అనేది ప్రజల మద్దతుతో జరగాలే తప్ప బెదిరింపులు, హింసా రాజకీయాలు సరికాదని రాజు వ్యాఖ్యానించారు. తనకు మరియు తన అనుచరులకు రక్షణ కల్పించాలని, స్వేచ్ఛాయుతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు పరిపాలన భవనములో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ లు కలిసి డిగ్రీ పరీక్ష ఫలితాలు విడుదల చేశారు.1 వ సెమిస్టర్(30.08%), 3వ సెమిస్టర్ (39.72%) మరియు 5వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె. ప్రవీణ, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుంధతి రెడ్డి, మరియు టెక్నికల్ అసిస్టెంట్ గౌతమ్ పాల్గొన్నారు.

## మాగనూర్ నూతన ఎంఈఓగా గణేష్ సింగ్



**మాగనూర్ సూర్యన్యూస్:** మండల నూతన ఎంఈఓగా గణేష్ సింగ్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా డీఈఓ గోవిందా రాజులు చేతుల మీదుగా ఆదేశాపత్రాలను అందుకున్నారు. అంతకుముందు గుడేబల్లూర్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తు నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓగా మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు మెరుగుదల, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తన్నాన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం,నూతన ఎంఈఓను అభినందించారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా..

### - 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బంగారు గోవిందు







**మద్దూరు సూర్య న్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 10 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బంగారు గోవిందు అన్నారు.గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 10 వ వార్డు లో మద్దతు దారులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీ లో నేను 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ ఇంచార్జీ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కృషితో ఇప్పటికే అండర్ డ్రైనేజీ నిర్మాణం,సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు . ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో 10 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వమే అవకాశం ఇవ్వండి అభివృద్ధికి బాటలు వేసి చూపిస్తాం

### - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి







**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ఎమ్మెల్యే. జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి. దేవరకద్ర పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ?ఉదయాన్నే దేవరకద్ర పురవీధుల్లో మార్నింగ్ వాక్ చేస్తూ, సాధారణ ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా ముచ్చటించారు.వాకింగ్ చేస్తున్న సమయంలో ఎదురైన స్థానిక ప్రజలు, వృద్ధులు మరియు యువతతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధిపై హామీ పట్టణ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తల ఉత్సాహం ఎమ్మెల్యే స్వయంగా వీధుల్లోకి జీవిర రావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడమే నా మొదటి ప్రాధాన్యత. దేవరకద్ర మున్సిపాలిటీని ఆదర్శవంతంగాతట్టి తీర్చిదిద్దేందుకు మనమంతా కలిసికట్టుగా పని చేద్దాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే దేవరకద్ర మున్సిపాలిటీకి దాదాపుగా 30 కోట్లు అభివృద్ధి కోసం మంజూరు మన కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని. అదేవిధంగా ఏప్రిల్ నెలలోనే నూతనంగా ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేస్తామని వారు అన్నారు. ప్రతి వాడ వాడ తిరుగుతూ విస్తృతంగా. మున్సిపల్ ఎన్నికల్లో 12 వాడలకు సంబంధించి నిలబడ్డ కాంగ్రెస్ వ్యక్తులను భారీ మెజార్టీతో గెలిపించుకావాలని.వారు.అన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

### - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. జిల్లెల చిన్నారెడ్డి





**పెబ్బేరు సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో గురువారం సాయంకాలం పెబ్బేరు మున్సిపాలిటీ లో ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లెల చిన్నారెడ్డి.ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిందని పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీసీ లు ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాజీ ఎంపిటిసి మన్యం తోమలపల్లి కృపాకర్ రెడ్డి,పాతపల్లి చంద్రశేఖర్, మహేశ్వర్ రెడ్డి రాంపురం ఈశ్వర్ రెడ్డి, గంధం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారం జోరుగా...



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** అల్లంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో అభ్యర్థులు నువ్వా నేనానట్టుగా ప్రచారం జోరుగా కొనసాగుతుంది. కాంగ్రెస్ బి ఆర్ఎస్. బిజెపి జనసేన పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం ప్రత్యామ్నాయ అభ్యర్థులను ఓడించేందుకు ఓటర్లు అభ్యర్థిస్తున్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో పో టీ అభ్యర్థులు జోరుగా ప్రచారం చేసుకుంటూ గెలుపు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను గురించి ఓటర్లకు తెలియపరుస్తూ అల్లంపూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అధికారం ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని కోరుతున్నారు. పేద ప్రజల కోసం పాటుపడే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అల్లంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 9 వార్డు కౌన్సిలర్లు కూడా గెలిపించుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆశీస్సులతో ప్రభుత్వ నుంచి అన్ని రకాల అభివృద్ధి కోసం పాటుపడతామని మున్సిపాలిటీ కాబోయే చైర్మన్ ఇస్మాయిల్ న్ ఎంపిక చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి మద్దిలేటి అన్నారు. మక్తల్ భాష ఆరవ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి పకరుద్దీన్ సుమారు 200 మంది మహిళలు కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.

## బిజ్వారం పాఠశాలలో స్టేజి నిర్మాణానికి భూమి పూజ : మాజీ ఎంపీపీ వై సత్యారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాజీ ఎంపీపీ వై. సత్యారెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థుల కోసం స్టేజి నిర్మాణానికి మాజీ ఎంపీపీ వై సత్యారెడ్డి, గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వై సత్యారెడ్డి మాట్లాడుతూ... పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం స్టేజి నిర్మాణం ఐదు లక్షలతో ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు. ఈ కొత్త వేదిక పాఠశాల సంస్కృతిక కార్యక్రమాలు వార్షికోత్సవాలు, సభలకు విద్యార్థులకు ఎంతో గాను ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది. సాధించవచ్చు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశయాలు పెట్టుకునీ తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలకు పంపుతుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. అదేవిధంగా మండలంలోనే ఆదర్శ పాఠశాలుగా బిజ్వారం పాఠశాలను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేష్,గ్రామ పెద్దలు మీసాల రాజారెడ్డి, జిన్ను కృష్ణారెడ్డి, రాముల తిమ్మారెడ్డి, రాగి మాన్ తిమ్మారెడ్డి, కొంకల గోకారన్న, తెలుగు కృష్ణమూర్తి, సుభాన్, మాజీ ఎంపిటిసి కాకి సవరన్న, వడ్డే గోపాల్, చాపల కండ్ల అంజి, రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కొత్తకోట టౌన్ జనరల్ సెక్రటరీగా సాయికుమార్ ఎంపిక



**కొత్తకోట సూర్యన్యూస్:** కొత్తకోట యూత్ కాంగ్రెస్ టౌన్ జనరల్ సెక్రటరీగా సంద సాయికుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాయికుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కీ,లక్ష్మీకాంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్‌కి, శేఖర్ రెడ్డికి, కృష్ణారెడ్డికి, మేస్త్రికి, శ్రీనుకి, సంద వెంకటేష్‌కి మరియు కొత్తకోట పట్టణంలోని ముఖ్య నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా సాయికుమార్ తెలిపారు.

### మహిళా సంఘ భవనానికి భూమి పూజ కార్యక్రమం.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నాగరాల గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరుల ను చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ సహకారం చేయడంలో భాగంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో నాగరాల గ్రామం మొదటి సెంటర్లో మహిళా సంఘ భవనం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాల గ్రామ సర్పంచ్ గుంటి మహదేవ్, ఉప సర్పంచ్ సి. కురుమయ్య, వార్డు మెంబర్స్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్. నరేందర్ రెడ్డి పంచాయతి సెక్రటరీ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, మండల మహిళా సమాఖ్య సిసి స్వామి, బుక్ కీపర్, మహిళా సంఘ అధ్యక్షురాలు కవిత, మహిళలు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

### అనుమతి లేని పాఠశాలలపై చర్యలకు జాప్యమెందుకు కలక్టర్ కు పిర్యాదు చేస్తాం ఎంఈఓ,డిఈఓలను సస్పెండ్ చేయాలి విద్యార్థి సంఘాల ధర్నా



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు.విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లా లోకి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు ఎలాంటి అనుమతులు లేకుండా ఎం ఈ ఓ,డి ఈ ఓ ఆదేశాలిస్తున్నారని అన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేశారు.లంచాలకు పాల్పడుతున్నా లక్షల రూపాయలు తీసుకొని డీఈవో ఎంఈఓ కి ఇష్టం వచ్చినట్లు పాఠశాలలకు అనుమతి ఇవ్వడం సరైనది కాదని వారు అన్నారు. లంచాలకు లొంగిపోతున్న ఎం ఈ ఓ,డి ఈ ఓ లని తక్షణమే సస్పెండ్ చేయాలని, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాము, లక్ష్మణ్,ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, శ్రీనాథ్, పిడిఎస్యు నాయకులు మారుతి, బీసీ సంఘం నాయకుడు వెంకటేష్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ నాయకులు భారత్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కప్పు విజేతలు

**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సీఎం కప్పు క్రీడాశాల్లో గెలుపొందిన జట్లను సురేందర్ రెడ్డి తెలిపారు కబడ్డీ పోటీలో వనపర్తి జట్టు మొదటి బహుమతి పెబ్బేరు జట్టు రెండో బహుమతి గెలుచుకున్నాయ ని వాలీబాల్ మొదటి బహుమతి ఖీల ఘనపూర్ రెండవ బహుమతి రేవల్లి జట్టు గెలుచుకున్నట్లు తెలిపారు కోకో ఆటలో మొదటి బహుమతి వనపర్తి రెండవ బహుమతి పెద్దమందడి జట్టుగెలుచుకున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### - అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్



**లింగాల, సూర్య న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ అన్నారు. శుక్రవారం లింగాల, బల్మూర్ మండల కేంద్రాలలోని ప్రభుత్వ పాఠశాలలను అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలంటే అధికారుల సైతం చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులో నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు లో అధిక పీజుల ను అరికట్టాలి. జీవో నెంబర్ 42ను పటిష్టంగా అమలు చేయాలినీ అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న జిల్లాలో ఉన్న ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.అధిక ఫీజులు తీసుకుంటున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడంలో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వైఫల్యం చెందారని ఆయన అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వారి ఇష్టానుసారంగా పీజులు పెంచాయని, ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి ఫీజుల నియంత్రణ కు కఠిన చట్టాలను ఫీజులను నియంత్రించాలని అన్నారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. బల్మూరు పట్టణంలో ఉన్న హై స్కూల్ కిచెన్ రూమ్ పూర్తిగా కూలిపోయిన ఎవరికి పట్టడం లేదనిఆరోపించారు. అధికారులు స్పందించి వంట గదిని ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని సూచించారు.అనంతరం లింగాల మరియు బల్మూర్ మండలాల ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఎన్నుకోవడం జరిగింది. లింగాల మండల్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా మీనాక్షి వర్షిత్, సహాయ కార్యదర్శిగా విగ్నేష్, ఉపాధ్యక్షులుగా మాధవి, కోశాధికారిగా వెంకటేష్ మండలం సమితి సభ్యులుగా పదిమంది ఎన్నుకున్నారు. బల్మూరు మండలం సమితి అధ్యక్ష కార్యదర్శులు వసంత, భాను ప్రసాద్ ఉపాధ్యక్షులుగా సురేష్, సహాయ కార్యదర్శిలుగా శ్రీజ, కోశాధికారురాలు శృతి, మండల సమితి సభ్యులుగా పదిమందికి ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం మధు, ఆంజనేయులు, సురేష్, వాసు శివ, బాలమణి,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తాచాటిన ముఖేష్ అకాడమి విద్యార్థులు



**లింగాల, సూర్యన్యూస్:** 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ -2026 పోటీల్లో మండల కేంద్రమైన లింగాలకు చెందిన ముఖేష్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీలో ముఖేష్‌మాస్టర్‌చే శిక్షణ పొందుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ మూడు కాంస్య పథకాలను సాధించి సత్తా చాటడం పట్ల పలువురు గురువారం హర్షం వ్యక్తం చేశారు. 4 వ తేదీన తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం హైదరాబాదులో జరిగిన 11 వ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీల్లో లింగాలలో ముఖేష్ మాస్టర్ చే శిక్షణ పొందుతున్న విద్యార్థులు 35 కెజి ల స్పెయిరింగ్ విభాగంలో లింగాల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న అంకిత అదేవిధంగా అచ్చంపేట సమీపంలోని లింగోటం ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న సంజన ప్రావీణ్యం కనబరుస్తూ మూడవ స్థానాలు పొంది కాంస్య పతాకాలను కైవసం చేసుకున్నారు. 32 కెజి ల స్పెయిరింగ్ విభాగంలో లింగాల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో ఐదవ తరగతి చదువుతున్న దిలీప్ తన నైపుణ్యంను ప్రదర్శిస్తూ మూడవ స్థానంతో కాంస్యం పతకాన్ని సాధించి సత్తా చాటినట్లు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నరేష్, ముఖేష్ కరాటే అకాడమీ లింగాల బ్రాంచ్ కోచ్ ముఖేష్ మాస్టర్ తెలిపారు. కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నరేష్ తదితరులు విజేతలకు పథకాలను, గుర్తింపు ధృవపత్రాలను అందజేసి ప్రశంసించారు. విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఆత్మ రక్షణ క్రీడగా ప్రసిద్ధి చెందిన కరాటే లో శిక్షణ ఇస్తూ మెలుకువలు నేర్పిస్తున్న బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించి ఈ ప్రాంతానికి గర్వకారంగా నిలిచిన విద్యార్థులను పలువురు అభినందించారు. విద్యతో పాటు కరాటే రంగంలోను రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్, ఎంఈఓ బషీర్ అహ్మద్, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ కుమార్,బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మంగమ్మ తదితరులు ప్రశంషించారు.

## వెన్నచర్ల పీహెచ్‌సీలో వైద్యుల నిర్లక్ష్యం సహించం.

### - డాక్టర్ ప్రశాంత్‌పై కలెక్టర్ ఆగ్రహం రాజీనామా చేసి వెళ్లండి.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండలంలోని వెన్నచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే ప్రతి రోగికి పూర్తిస్థాయి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం వైద్యుల, సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు. వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్‌పేషెంట్ వార్డు, ప్రసూతి విభాగం, మందుల పంపిణీ కేంద్రం తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అవసరమైన పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయా, మందులు సమయానికి అందుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు.గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య పరీక్షలు, ప్రసూతి సేవలు, చిన్నారులకు టీకాలు, సాధారణ రోగాలకు చికిత్సతో పాటు అత్యవసర సేవలు



ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.గ్రామీణ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచుకునేలా మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు వారంలో నాలుగు రోజులు విధులకు హాజరు కావడం లేదని, వైద్య పరీక్షలు నిర్వహించకపోవడంతో పాటు రోగులకు సరైన చికిత్స అందడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో డాక్టర్ ప్రశాంత్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే రాజీనామా చేసి వెళ్లిపోవాలని, వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ ప్రశాంత్‌ను విధుల నుంచి తొలగించాలని ఫోన్ ద్వారా డీఎంహెచ్వోను కలెక్టర్ ఆదేశించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వైద్యులపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దిగి వచ్చే వరకు ఈ పోరాటం ఆగదు

### - 66వ రోజుకు చేరిన ఎర్రవల్లి గ్రామస్తుల రిలే నిరాహార దీక్షలు



**చారకొండ, సూర్య న్యూస్:** చారకొండ మండలంలోని గోకారం వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి ఎర్రవల్లి, ఎర్రవల్లితండా గ్రామాలు ముంపుకు గురికాకుండా చూడాలని లేకుంటే ప్రభుత్వం దిగి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని భూ నిర్వాసితులు అన్నారు. ఎర్రవల్లిలో అంబేద్కర్ చౌరస్తాలో గ్రామస్తులు, భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 66వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి గ్రామాలు ముంపుకు గురికాకుండా చూడాలని ఎన్నో సార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు చెప్పిన ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణం కోసం తీసుకొచ్చిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రాథమిక నోటిఫికేషను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో భూనిర్వాసితులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన మాజీ ఎంపీపీ సత్యా రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మాజీ ఎంపీపీ వై సత్యారెడ్డి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని, స్టాక్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని, నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్ను కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు మహేష్ తదితరు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ కు సన్మానం



**కృష్ణ సూర్య న్యూస్ :** మాగనూర్ నూతన ఎంఈఓ గా నియమకమైన గణేష్ సింగ్ కు మండల పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు డీ శేఖర్ సంఘం తరపున ఎంఈఓ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గుడేబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తు గురువారం మాగనూర్ మండల నూతన విద్యాధికారిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారిగా పేద, బడుగు బలహీనవర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యాప్రమాణాలు అందించేందుకు కృషి చేయాలన్నారు.భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల మెరుగుదల , ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తన్నని నూతన ఎంఈఓ పేర్కొన్నారు. మండల ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 న సమ్మెను జయప్రదం చేయాలి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గురువారం పెబ్బేరు ఏఐటియుసి ఆధ్వర్యంలో మహా జన హమాలీ సంఘం భవనం లో హమాలి సంఘం అధ్యక్షులు గాంధి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఫిభ్రవరి 12 న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు, సిద్ధి శాంతమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు అయినా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కార్పొరేటు శక్తుల లాభాలు చేకూర్చడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది కార్మిక వర్గంపై రైతాంగంపై గ్రామీణ వ్యవసాయ కార్మికులపై భారాలు వేస్తున్నది పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకోవచ్చింది దేశానికి స్వాతంత్రం రాకముందే బ్రిటిష్ వారితో కొట్లాడి సాధించుకున్న చట్టాలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తున్నది చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేందుకు ఈ లేబర్ కోడ్ లు తీసుకువచ్చింది 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినంగా మార్చాలని చూస్తుంది అని తెలిపారు. పిఎఫ్ ఈఎస్ఐ చట్టాల్లో అనేక మార్పులు చేసి యజమానుల దయ దక్షిణాలపై కార్మికులు ఆధారపడేలా చేస్తుంది మహిళలను ప్రమాదకరమైన పనులలో రాత్రి వేళల్లో పని మరి చేయించవద్దని గత చట్టాల్లో ఉన్నప్పటికీ నేడు వాటిని రద్దుచేసి పురుషులతో సమానంగా రాత్రింబవలు పనిచేయాలని పద్ధతిని తీసుకువచ్చింది అని పేర్కొన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తా ఉన్నాం. ఈ సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి అధ్యక్షులు గాంధి రాముడు, మన్యం, పెద్దమొగులున్న, చంద్రయ్య, శివ, వెంకటయ్య, కురుమున్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**- కోయిలకొండలో సి.హెచ్. సి,జడ్.పి ఉన్నత పాఠశాల, తహశీల్దార్ కార్యాలయంలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలం పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్యకేంద్రం (సిహెచ్‌సీ)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసీల్దార్ కార్యాలయంలను గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులు, గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సంఖ్య, రోజువారీ ఓపీ వివరాలు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదు సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రం శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రోజుకు ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయి, ఓపీకి ఎంత మంది రోగులు వస్తున్నారు, వారు ఏ సమస్యలతో వస్తున్నారు వంటి అంశాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందులు సరిపడా ఉన్నాయా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సర్పంచ్ సుజాత ఆనంద్, ఉపసర్పంచ్ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ మందుల కొరత ఉందని, డెలివరీ అనంతరం శిశువులకు టీకాలు వేయించేందుకు సబ్‌సెంటర్‌కు వెళ్లడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్‌కు తెలియజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారితో మాట్లాడి వైద్య శాఖ సిబ్బంది శిశువులకు టీకాలు ఆసుపత్రిలోనే అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయులను ఎఫ్ఆర్ఎస్‌యాప్ వినియోగం గురించి ప్రశ్నించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తూ, అక్షయపాత్ర భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్న కమిటీ నిర్ణయాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు మంచి అలవాట్లు కూడా విద్యార్థులకు నేర్పాలని సూచించారు. విద్యార్థులతో భోజనం నాణ్యతపై మాట్లాడగా, వారు భోజనం సరిగా లేదని తెలిపారు. దీని పై స్పందించిన కలెక్టర్, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, భూభారతి పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజా గణేష్, డాక్టర్ సుజాత , కాంగ్రెస్ పార్టీ నాయకులు రామస్వామి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీటం వేసింది

**- క్రీడలకు 850 కోట్లు బడ్జెట్ కేటాయింపు**

**- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి**



**గోపాలపేట సూర్య :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో వనపర్తి అసెంబ్లీ ని యో జ క వ ర్గ స్థా ం ు సీఎంకప్పుక్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి కలిసి ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలకు కేవలం 350 కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 850 కోట్లు బడ్జెట్ కేటాయించిందని వచ్చే బడ్జెట్లో 1000 కోట్లకు పెరుగుతుందని అన్నారు ఆటల్లో క్రికెట్ క్రీడకు ఎక్కువ ఆకర్షణ ఉందని ఒలంపిక్స్ లో మెడల్స్ హాకీ ఫుట్బాల్ క్రీడల వైపు క్రీడాకారులు దృష్టి పెట్టాలని సూచించారు ఇటలీ గ్రీస్ చైనా అమెరికా వంటి దేశాలు ఒలంపిక్స్ లో అత్యధిక మెడల్స్ గెలుస్తున్నాయని కానీ 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం మాత్రం తక్కువ మెడల్స్ గెలుసుకోవడం బాధాకరమని వచ్చే ఒలంపిక్స్ లో భారతదేశానికి అత్యధిక మెడల్స్ రావాలని ఎక్కువ మంది



క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రం నుంచి ఉండాలని కోరారు ఆటలకు కులమత బేధాలు లేకుండా ఎవరైతే పట్టుదలతో సాధన చేస్తారు వారికి విజయం లభిస్తుందని తెలిపారు క్రీడాకారులు మైదానంలోకి దిగిన తర్వాత ప్రపంచాన్ని మరిచిపోయి ఆడితే ప్రపంచమే క్రీడాకారుల వైపు చూస్తుందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఓటమి కూడా ఆటల్లో ఒక భాగం మేనని ఓటమి నుంచి గుణపాటాలు నేర్చుకొని విజయం సాధించాలని క్రీడాకారులను ప్రోత్సహిస్తారని మనకంటూ ఒక గుర్తింపు ఉండకపోవచ్చు కానీ మనం ఆడే ఆట చాలామందికి గుర్తుంది పోతుందని సీఎం సూచనలు చేస్తారని వివరించారు ఈ కార్యక్రమంలో శివసేన రెడ్డి మాట్లాడుతూ గోపాల్ పేట మైదానంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు స్థలాన్ని కేటాయిస్తే నెల రోజుల్లోపు స్టేడియం ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ పిడి సురేందర్ రెడ్డి సుధీర్ రెడ్డి కొంకి రమేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతు వేషాధారణలో నాటకీయ రీతిలో బోధించి ఆకట్టుకున్న తెలుగు ఉపాధ్యాయుడు

**- వినూత్నంగా విభిన్నంగా సృజనాత్మక సామర్థ్యంతో ప్రదర్శణ స్ఫూర్తిదాయకం : ఎంఈఓ బషీర్ అహ్మద్**



**లింగాల, సూర్య న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది ఆదర్శమైనది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు బోధించే బోధన, సేవలు ఎంతో దోహదపడతాయి. విద్యార్థులకు సులువైన రీతిలో పాఠాలు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు వినూత్నంగా విభిన్నంగా సామర్థ్యాలను ప్రదర్శిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. వివరాలలోకి వెళితే మండల కేంద్రమైన లింగాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు రమేష్ తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పడంలో భాగంగా విద్యార్థులకు ఆకట్టుకునే విధంగా నాటకీయ రీతిలో హావభావాలను ప్రదర్శిస్తూ పాఠ్యాంశంలను బోధించి విద్యార్థులను ఆకట్టుకుంటున్నారు. గురువారం 8వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలోని 11వ పాఠం కాపు బిడ్డ పాఠ్యాంశాన్ని తెలుగు ఉపాధ్యాయుడు రమేష్ రైతు వేషాధారణతో తరగతి గదిలోకి వచ్చి రైతులు వాడే పనిముట్ల సహకారంతో బోధించాడు. రైతు వేషాధారణతో నాటకీకరణ చేస్తూ రైతుల విశిష్టతను వివరిస్తూ వారు పడుతున్న కష్టాలను సమస్యలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించి అలరింప చేశాడు. చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా వివిధ పద్ధతులను అనుకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. మాతృభాష తెలుగు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠాలు బోధిస్తూ లింగాల హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు రమేష్ తన లోని సృజనాత్మక సామర్థ్యంతో విద్యార్థులకు బోధన పటిమతో సత్ఫలితాలు సాదిస్తున్నారని ఆయన కొనియాడారు.

## న్యాయకళాశాల సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** గురువారం పాలమూరు విశ్వవిద్యాలయంలో న్యాయ కళాశాల మొదటి సెమిస్టర్ పరీక్షలను పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్. శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. న్యాయ కళాశాల పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ సూచించారు.పాలమూరు విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలోలో 85 మంది విద్యార్థులు,వనపర్తి న్యాయకళాశాల లో 168 మంది విద్యార్థులు అడ్మిషన్ పొంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే.ప్రవీణ ,న్యాయ కళాశాల ప్రిన్సిపల్ జె. మాళవి ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భూమయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.పరీక్షల నిర్వాణ గురించి వీసీని సూర్య విలేఖరి వివరణ కోరగా,కేవలం పోలింగ్ ,కౌంటింగ్ రోజు నిర్వహించే పరీక్షలను మాత్రమే వాయిదావేస్తామని వీసీ శ్రీనివాస్ సూర్య విలేకరికి తెలిపారు.పరీక్షలు ఈ నెల 5 న ప్రారంభమై 13 వరకు నిర్వహించాలి. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో 11 న నిర్వహించాల్సిన పరీక్ష 12 న మరియు 13 న నిర్వహించాల్సిన పరీక్ష 16 న నిర్వహిస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో చేపట్టాలి

### మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న.



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఉండవెల్లి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు 312 మంజూరైనట్లు. మార్కౌట్ అయినవి 165. ప్రోగ్రెస్ లో ఉన్నవి అని వారు తెలిపారు బేస్మెంట్ లెవెల్ లో ఉన్నవి 135 ఉన్నట్లు పెండింగ్లో 62 ఉన్నట్లు వాటిని పూర్తి చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలని ఇంటి పనులు పూర్తిస్థాయిలో చేయాలని చిన్న గ్రామపంచాయతీలు అయితే ఫిబ్రవరి 25 లోపు. పెద్ద పంచాయతీలు మార్చి 15 నాటికి పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాలను పరిశుద్ధ పనులు డ్రైనేజీలు నీటి సమస్యలు వీధి దీపాలు తదితరువంటి సమస్య లేకుండా చూడాలని వారు పేర్కొన్నారు. గ్రామాల్లోని పంచాయతీ పరిధిలో నర్సరీలను పెంపకం. ఉపాధి పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి ఖాజా మొయినుద్దీన్. ఈసీ సౌజన్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యం పై అవగాహన





**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని కోనాపూర్ రంగాపూర్ గ్రామాలలో గురువారం ఎంపీడీవో బ్రహ్మాచారి సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఆయన కోనాపూర్ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త పారిశుద్ధ్య నిర్వహణ త్రాగునీటి సరఫరాపై మహిళా సంఘాల సభ్యులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ప్రతి నెలలో మూడు పర్యాయాలు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరచాలన్నారు. స్వయంగా ఆయన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ లోపలికి దిగి నీటి శుభ్రతను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల మహిళా సంఘం భవన నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పర్యవేక్షించడం జరిగింది. అనంతరం రంగాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించి పనులను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శివశంకర్ గౌడ్ ఈసీ కిషన్ టీఏ నగేష్ పంచాయతీ కార్యదర్శులు వినోద్ శ్రీనివాసులు సర్పంచ్ క్యామ మంజుల పరశురాములు ఉప సర్పంచ్ నూకం సంతోష్ వార్డు సభ్యులు పరమేష్ ఫీల్డ్ అసిస్టెంట్ వరదయ్య గ్రామస్తులు అల్వాల్ రెడ్డి పాండయ్య రాములు కృష్ణయ్య ఎల్లమ్మ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ స్టడీ టూర్ భవిష్యత్ పాలనకు మార్గదర్శకం కావాలి

### - ఎంసీహెచ్ ఆర్డీ వైస్ చైర్ పర్సన్ శాంతికుమారి





**అచ్చంపేట సూర్య న్యూస్ :** గ్రూప్--1 అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన శిక్షణ తరగతులను ఆసక్తితో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థ శ్రీఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ఐ) వైస్ చైర్మన్ శాంతికుమారి అన్నారు.ఎంసీహెచ్ఆర్డీ ఆధ్వర్యంలో గ్రూప్--1 అధికారులకు 2 బ్యాచులుగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న నల్లమల్ల అటవీ ప్రాంత ట్రెక్కింగ్ మరియు స్టడీ టూర్ శిక్షణ తరగతుల చివరి రోజు గురువారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి ఎంసిహెచ్ఆర్డీ వైస్ చైర్మన్ శాంతకుమారి సందర్శించారు. అచ్చంపేట గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో శిక్షణ అధికారులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో సందర్శించిన వివిధ ప్రదేశాల వివరాలు, అక్కడ పొందిన అనుభూతులను శిక్షణ పొందుతున్న గ్రూప్-1 అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ క్షేత్రస్థాయి శిక్షణ ద్వారా పరిపాలనా వ్యవస్థను నేరుగా అవగాహన చేసుకునే అవకాశం లభిస్తుందని ఆమె అన్నారు.ప్రజల సమస్యలను దగ్గర నుంచి తెలుసుకొని సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ తరహా శిక్షణ భవిష్యత్తు పాలనకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను అనుగుణంగా పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా సన్నద్ధం కావాలని కోరారు.అధికారులు బాధ్యతాయుతంగా శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని, పొందిన అనుభవాన్ని తమ విధుల నిర్వహణలో అమలు చేయాలని ఆమె సూచించారు. నల్లమల్ల అటవీ ప్రాంతానికి విశేష ప్రాముఖ్యత ఉందని, ముఖ్యంగా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌తో పాటు చెంచు గిరిజనుల జీవన విధానం అడవితో విడదీయరాని బంధంగా ముడిపడి ఉందని ఆమె పేర్కొన్నారు. చెంచు గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలను గౌరవిస్తూనే వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని గ్రూప్--1 అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూనాగర్ కర్నూల్ జిల్లా యంత్రాంగం గత 3 రోజులుగా గ్రూప్ వన్ అధికారులకు నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో శిక్షణ ట్రెక్కింగ్ ప్రదేశాల సందర్శన విజయవంతం చేసేలా కృషి చేయడం జరిగిందని తెలిపారు.అధికారులు క్షేత్రస్థాయి సందర్శన శిక్షణతో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ప్రజలకు మంచి పాలన అందించేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ అధికారులు సూచించారు. గురువారం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని సలేశ్వరం ట్రెక్కింగ్ కు శిక్షణ అధికారులతో కలిసి శాంతి కుమారి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యక్తిగత విధానాలకు వ్యతిరేకంగా 12న దేశవ్యాప్త సమ్మె
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్
- గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవోకు సమ్మె నోటీస్



**లింగాల, సూర్య న్యూస్:** కేంద్ర బిజెపి ప్రభుత్వం దశాబ్దాల కాలం పాటు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మికుల హక్కులను కాలరాయడమే తప్ప మరొకటి కాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో లింగాల ఎంపీడీవో గారికి సమ్మె నోటిస్ అందజేశారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలు పని చెయ్యాలని చట్టం చేయడం దుర్మార్గమని వెంటనే రద్దు చేయాలని వారు అన్నారు. రైతాంగం పోరాటం ఫలితంగా రైతు 4 చట్టాలను ఏ విధంగా అయితే కేంద్ర ప్రభుత్వం ఉప సవరించుకునేలా చేశారని గుర్తు చేశారు. ఆ మాదిరిగా కార్మికులు కూడా పోరాటం చేస్తే కార్మికుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మె ముందే ఈ చట్టాలను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. కోట్లాదిమంది కార్మికులు ఫిబ్రవరి 12న వచ్చి పెద్ద ఎత్తున పోరాటం చేస్తారని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులు అనేక ఏళ్లుగా పనిచేస్తున్న గుర్తింపు లేదని గుర్తింపు వచ్చే విధంగా ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యము 26వేల వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శీను, గణేష్, కృష్ణయ్య, బాలరాజు, చంద్రయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం వచ్చేదాక పోరాటం

### - న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ఎస్పీకి వినతి





**పాలమూరు సూర్య న్యూస్:** న్యాయవాదుల రక్షణ చట్టం వచ్చేదాకా పోరాటం చేస్తామని న్యాయవాదుల సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఏ. అనంతరెడ్డి అన్నారు. చేవెళ్ల మహిళా న్యాయవాది స్వప్న హత్యను ఖండిస్తూ గురువారం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ప్రాంగణం నుండి ఎస్పీ కార్యాలయం వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ మహిళా న్యాయవాది స్వప్న హత్య ఘటన అత్యంత దారుణమని, రాష్ట్రం లోని న్యాయవాదుల అందర్నీ కలిచి వేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ప్రాణహాని ఉందని మూడుసార్లు హత్యాయత్నం చేశారని పోలీసుల దృష్టికి వచ్చిన పట్టించుకోలేదని, పోలీసుల ఉదాసీనత వైఖరి వల్లనే హత్యకు గురైందని ఆరోపించారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో న్యాయవాదులు హత్యకు గురవుతున్నారని, వందలాదిమందిపై దాడులు, బెదిరింపులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై దాడి సమాజానికి తీవ్ర నష్టం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం లేనందునే దాడులు హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. రక్షణ చట్టం కోసం 15 ఏళ్ల పాటు ఉద్యమిస్తున్న ప్రభుత్వాలు స్పందించనందున పాదయాత్ర తలపెట్టినప్పుడు ఉమ్మడి జిల్లా ముగ్గురు ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు విరమించుకున్నామని గుర్తు చేశారు. పోరాటం తప్ప మరో గత్యంతరం లేదని, స్వప్న హత్య నిందితులకు బెయిల్ పిటిషన్ వేయొద్దని, కేసు వాదించొద్దని విజ్ఞప్తి చేస్తున్నామని మహిళా న్యాయవాదులు నినదించారు. అనంతరం ఎస్ పి డి జానకికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయగా, ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు మదనాపురం మండల నాయకులు విష్ణు



**మదనాపురం సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మదనపురం మండల నాయకులు విష్ణు పిలుపునిచ్చారు. గురువారం మనపురం మండల గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఎంపీడీవో ప్రసన్న కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం 26,000 నిర్ణయించాలని వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని వారికి కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్. అశోక్. సవరయ్య. శ్రీనివాసులు శ్రీను. ఖాదర్. సీఐటీయూ మండల నాయకులు మన్యం. మొగిలి. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రాములు. రైతులు. అధికారులు ఎంపీడీవో ప్రసన్నకుమారి. ఎంపీ ఓ ఉసినప్ప తదితరులు పాల్గొన్నారు.

## తె.సా. దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**పాలమూరు సూర్యన్యూస్:** తెలంగాణ సాహితి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దశాబ్ది సాహిత్యోత్సవాల పోస్టర్ ను జిల్లా కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో ఆ సంస్థ జిల్లా శాఖ కార్యవర్గం గురువారం ఆవిష్కరించారు. తెలంగాణ సాహితి రాష్ట్ర శాఖ, ఏవి కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఈనెల 21, 22 తేదీలలో హైదరాబాదులోని ఏవీ కళాశాల ప్రాంగణంలో సాహిత్య ఉత్సవాలు జరుగుతున్నాయని తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన, జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఖాజా మైనద్దీన్, కొపోలు యాదయ్య వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ సాహితి ప్రచార కార్యదర్శి ఆర్. ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యులు కె.ఎల్. సత్యవతి, పులి జమున, రామదాసు, పట్నం చె న్నయ్య, వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ఇంటి దొంగతనాలపై అప్రమత్తంగా ఉండండి ఎస్ ఐ మహేష్



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని ప్రజలు ఇంటి దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజల రక్షణే పోలీస్ శాఖ ధ్యేయమని గురువారం ఎస్ఐ మహేష్ తెలిపారు. రాత్రి సమయాల్లోతలుపులకు తప్పనిసరిగా తాళాలు వేయాలని అదేవిధంగా ఇంటి ముందు వెనుక భాగాల్లో లైట్లు వెలిగేలా చూడాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విలువైన వస్తువులు బయట కనిపించేలా ఉంచవద్దన్నారు.అపరిచితులను ఇంట్లోకి అనుమతిం చవద్దనీపనివాళ్లు డెలివరీ పేరుతో వచ్చే వారిపై జాగ్రత్తలు వహించాలన్నారు. బంగారం వెండి ఆభరణాలు నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లో లేదా భద్రమైన చోటఉంచాలన్నారు. ప్రజల సహకారంతోనే నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. అత్యవసర సమాచారం కోసం 100 లేదా 112 నెంబర్లకు డయల్ చేయాలన్నారు.

## 2వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి చెరుకు శాంతి భూషణ్ విస్తృత ప్రచారం



**పాలమూరు సూర్య న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ బి ఆర్ ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి చెరుకు శాంతి భూషణ్ గురువారం ఆయా కాలనీలోని గడపగడప తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బీ ఆర్ఎస్ పరిపాలనలోనే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.తనను కార్పొరేటర్ గా గెలిపిస్తే 2వ డివిజన్ను అభివృద్ధిలో మొదటిస్థానంలో నిలుపుతానని అమూల్యమైన ఓటును కారుగుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## అభివృద్ధి నా లక్ష్యం.. ఒక్కసారి ఆశీర్వదించండి

### - 16వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి కేతావత్ శివమ్మ రవి మేస్త్రి



**పాలమూరు సూర్య న్యూస్:** 16 వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు వచ్చానని ఆశీర్వదించి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి కేతావత్ శివమ్మ రవి మేస్త్రి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం బోయపల్లిలో మహిళలు,యువత, అనుచరులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. గతం లో ఎన్నికైన పాలకులు అభివృద్ధి పనులు చేయలేదని వివరించారు. గ్రామం, తండాల్లో డ్రైనేజీలు సిసి రోడ్లు మురుగు కాలువలు ఏర్పాటు చేసేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానని, యువ నాయకురాలుగా ముందుకు వచ్చిన తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఏ రాజకీయ పదవులు ఆశించకుండా స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని గ్యాస్ సిలిండర్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని కోరారు.

## విద్యతోనే భవిష్యత్తుకు బాటలు కెరీర్ గైడెన్స్ సదస్సులో పూర్వ విద్యార్థి డాక్టర్ రమ్య




**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండల కేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని "రోల్ మోడల్ మరియు కెరీర్ గైడెన్స్" కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థిని, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రమ్య గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య గారు మాట్లాడుతూ తాను కూడా ఇదే పాఠశాలలో చదివి నేడు వైద్యురాలిగా స్థిరపడిన విషయాన్ని గుర్తు చేస్తూ, లక్ష్యంపై పట్టుదలతో కష్టపడితే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలకు చేరుకోగలరని తెలిపారు. పదవ తరగతి అనంతరం అందుబాటులో ఉన్న వివిధ ఉన్నత విద్యా అవకాశాలు, వృత్తి మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ రమ్య గారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ టీచర్ శ్రీనివాసులు సమన్వయం చేస్తూ విద్యార్థులకు కెరీర్ ప్లానింగ్పై స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థిని నేడు డాక్టర్గా చూడటం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## అయిజలో కాంగ్రెస్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు భారీ స్పందన : కదం తొక్కిన జనశ్రేణి



**ఐజ సూర్య న్యూస్ :** గద్వాల జిల్లా అయిజ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ' అత్యంత ఉత్సాహంగా సాగింది. భారీ జన సమీకరణతో నిర్వహించిన ఈ సభకు ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ. సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, వందలాది మంది కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి సంపత్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలనను చూసి ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ వైఫల్యాలతో విసిగిపోయిన నాయకులు, కార్యకర్తలు అభివృద్ధి కాంక్షించి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని పేర్కొన్నారు. అయిజ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ప్రజలు ఆశీర్వదించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అఖిలభారత జాతీయ సమ్మెను విజయవంతం చేద్దాం



**మాగనూర్ సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మాగనూరు మండలం విద్యాధికారి ఆఫీసులో స్వప్న కు సమ్మె నోటీస్ అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని కాటన్ బట్టల యూనిఫాం ఇవ్వాలన్నారు. సామాజిక భద్రతకల్పించి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారూ. ప్రమాద బీమా, పిఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యం కల్పించితదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మిక వర్గ హక్కులపై నిరంతర దాడి కొనసాగించేందుకు తీసుకొస్తున్న లేబర్కోడ్లకు, ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో మండల కేంద్రాలలో జరిగే సమ్మె కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ ఆపాలని జరగబోయే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.పార్లమెంటులో మంద బలంతో కార్పొరేట్ అనుకూల చట్టాలు తీసుకువస్తూ కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అధికార యంత్రాంగం, యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ప్రమీల దేవి, గౌషియబేగం ,సంతోషి ,అనిత,మణెమ్మ ,శంకరమ్మ ,నర్సమ్మ పాల్గొన్నారు.

## కౌన్సిలర్గా గెలిపించండని ముమ్మర ప్రచారం

### - 15వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెద్దారి విందు, విజయ్





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** 15వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించండని బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెద్దారి విందు, విజయ్ గడపగడపకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని విందు విజయ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ ఓటు వేసి గెలిపించాలని బిందు విజయ్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. బిజెపి పార్టీతోనే మార్పు సాధ్యమని కేంద్రం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు, అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని ఓటర్లను వేడుకుంటున్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని విందు, విజయ్ పేర్కొంటున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజలు ఆలోచించి ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని 15వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెద్దారి విందు, విజయ్ వార్డు ప్రజలను కోరారు.

## విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక చొరవ తీసుకోవాలి



**చిన్నంబావి/ సూర్య మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఆకలి తీర్చే ఆహారాన్ని అందించే విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని అమ్మాయి పల్లి గ్రామ సర్పంచ్ కవిత ఉపసర్పంచ్ మాధవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామ స్కూలులో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలన చేసిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్, లు ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా,పిల్లలకు,అందిస్తున్నటువంటి మెనూ ప్రకారం భోజనం, మంచినీటి వసతి, టాయిలెట్స్ మరియు పిల్లల పరిసరాల పరిశుభ్రత విద్యార్థుల సమస్యలపై పూర్తిగా సమాచారం తీసుకోవడం జరిగింది. స్కూల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఏ సబ్జెక్టు విద్యార్థులకు బోధిస్తున్నారు అనే విషయాలను పూర్తిగా తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చిన కొన్ని విషయాలలో స్కూల్లోని తెలుగు ఉపాధ్యాయులు లేరు అని సర్పంచ్ కు విద్యార్థులు వివరించడం జరిగింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే దిశగా ముందుకు వెళతానని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితా ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ మాధవి మాధవరెడ్డి, సత్య రెడ్డి, వెంకటేష్, శివ, సుకుమార్, దబ్బా నరసింహ, కవీందర్, దర్గయ్య, అల్లెన, పాషా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుంది

**- రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు**



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు గురువారం జిల్లా కేంద్రంలో ని 8,2,13 వార్డులలో పార్టీ అభ్యర్థులు, స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తో పాటు ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిందని ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు పర్చిందన్నారు బిసిల రిజర్వేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే గవర్నర్ పెండింగ్లో వుంచారన్నారు బిజెపి పనిలేని పార్టీ అని దేశాన్ని మూడు ముక్కలు చేయాలని చూస్తుందన్నారు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 24 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులగెలుపునకు కృషి చేయాలన్నారు కాంగ్రెస్ హయాంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇంకా మరెన్నో ప్రభుత్వ పథకాలను అమలు చేసిందని ఆయన ఓటర్ల కు తెలిపారు కాంగ్రెస్ పార్టీ చేస్తూన్న అభివృద్ధి చూసి అభ్యర్థులను ఆదరించి ఆశీర్వాదించి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# జోరుగా అరుణ దామోదర్ ప్రచారం



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిఅరుణాదేవి దామోదర్ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని తిరుగుతూ అ రాష్ట్ర పశుసంవర్తక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు లో డ్రైనేజీలు, సిసి రోడ్లు ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట నరసింహారావు, యాదగిరి శెట్టి, ఎస్టిడి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్‌గా గెలిపించండి.. అభివృద్ధి చేస్తా..

**- 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొలుకుల హైమావతి శ్రీనివాసులు**



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొలుకుల హైమావతి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ ఓటు వేసి గెలిపించాలని హైమావతి శ్రీనివాసులు అభ్యర్థిస్తున్నారు. అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరుతున్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని ఓటర్లను వేడుకుంటున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును అన్నిరంగాలలోఅభివృద్ధి చేస్తానని చెబుతున్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని హైమావతి శ్రీనివాసులు పేర్కొంటున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజలు ఆలోచించి ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కొలుకుల హైమావతి శ్రీనివాసులు వార్డు ప్రజలను కోరారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా..

- ఉన్నత విద్యవంతుడిగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి
- 8వ వార్డు అభివృద్దే ధ్యేయ్యంగా పని చేస్తా
- 8వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగులపల్లి నరేందర్









**కోస్గి సూర్య న్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 8 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగులపల్లి నరేందర్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 8వ వార్డు లో మద్దతుదారులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన కోస్గి మున్సిపాల్టీలో నేను 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇంచార్జీ ఏనుముల తిరుపతిరెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కోస్గి మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కృషితో ఇప్పటికే అండర్ డ్రైనేజీ నిర్మాణం,సీసీ రోడ్ల మిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు . ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభ్యర్థి మద్దతు దారులు,మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణలో సంక్షేమ పథకాల అమలులో కె.సి.ఆర్ చరిత్ర సృష్టించారు

- తెలంగాణలో పాలన చేతకాక ఎలుకల పడ్డ రేవంత్
- బి.ఆర్.ఎస్ హయాములో పెబ్బేరు పట్టణాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపాం
- పెబ్బేరు మున్సిపల్ పై మరోసారి గులాబీ జెండా ఎగరవేస్తాం
- మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**పెబ్బేరు సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గురువారం పెబ్బేరు పట్టణములో పలుకార్నర్ మీటింగుల్లో పాల్గొని 1,2.3,4,5,6 7.8.9.10.11.12. వార్డుల అభ్యర్థులు కరుణశ్రీ,శంకర్ నాయుడు, పవిత్ర, వడ్డే. అనురాధ, గోపిబాబు రాములు శివ ప్రసాద్ రెడ్డి. ఎం రాముడు. వేణు యాదవ్. మన్యం. తులసి. వారి తరఫున విస్తృతంగా పర్యటించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రోళ్ల వెకిలి చేష్టలు,అవమానాలు ఎదుర్కొని కె.సి.ఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. సంక్షేమ పథకాలు అమలులో కె.సి.ఆర్ దేశంలోనే చరిత్ర సృష్టించారని రైతు బంధు,రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ,కె.సి.ఆర్ కిట్టు, కంటి వెలుగు, బతుకమ్మ చీరలు,ఆసరా పింఛన్లు విద్యార్థులకు విద్యా బరోసా అందించిసంక్షేమంలో, అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని అందుకే కె.సి.ఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికలలో విజయం నాంది కావాలని పిలుపు ఆయన నిచ్చారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ మహిళలకు 2500,తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా పెంచి ఇస్తామని కాంగ్రెస్ మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నట్టేట్టే ముంచారని తీవ్రంగా విమర్శించారు. పెబ్బేరు పట్టణములో నీతివంతమైన పాలన అందించామని రోడ్ల విస్తరణ,అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విశాలమైన క్రీడా మైదానం,24గంటల మంచి నీటి సదుపాయం కల్పించాలని మరోసారి సుపరిపాలన కావాలంటే బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమన్వయ కర్తలు లక్ష్మారెడ్డి, కర్రేస్వామి, వనం.రాములు,వడ్డె రమేష్ రాజశేఖర్,వడ్డే ఈశ్వర్ వెంకటేష్ జగన్నాధం నాయుడు సంబు రాము విశ్వరూపం రామకృష్ణ నాగిరెడ్డి రాములు శివ శంకర్ గౌడ్ మధు మౌగిలి రఘు నరేష్ గోవింద్ నాయుడు పాల్గొన్నారు.

# అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**- 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్**



**కల్వకుర్తి సూర్య న్యూస్:** మున్సిపాలిటీఎన్నికల్లో తనకు అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్ ప్రజలను కోరారు. ప్రజాసమస్యలపై నిరంత రం ప్రజలకు చెరువలో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు లలిత గణేష్ యాదవ్‌పేర్కొన్నారు. ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు వార్డులో లలిత గణేష్‌యాదవ్ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ గెలు పేలక్ష్యంగా ముందుకు సాగుతున్నారు, ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిం చారు, కౌన్సిలర్‌గా గెలిపించిన వెంబడే సొంత డబ్బులతో సీసీ కెమెరాలు, గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు, గల్లి గల్లికి సిసి రోడ్డు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని లలిత గణేష్ యాదవ్ తెలిపారు, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు తెలుపుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఒక్క సారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి అంటే ఏందో చేసి చూపిస్తానని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు, ప్రధాన రాజకీయ పార్టీలకు హడల్ పుట్టిస్తూ లలిత గణేష్ యాదవ్ తనదైన శైలిలో ప్రచారంనిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోడెల లలిత గణేష్ యాదవ్ ఓటర్లను వేడుకున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757